నవంబరు నెల

# భావపరిచయ పోటీ

బహుమానం రూ. 10-00



ఈ కార్టూనుకు హాస్యయుత వ్యాఖ్య (Caption) కావాలి.

వ్యాఖ్య వచనంగా గానీ, పద్యంగా గానీ వుండవచ్చు. వచనంగా అయితే ఒక్క వాక్యంలోనూ, పద్యంగా అయితే నాలుగు పాదాల లోపుగాను వుండాలి.

వ్యాఖ్య కార్డుపైననే వ్రాసిపంపాలి. కవరులో పంపినవి అంగీకరింపబడవు.

మాకుచేరిన వ్యాఖ్యలలోకెల్లా ఉత్తమంగా వున్నదానికే బహుమానమివ్వబడును. బహుమతి నిర్ణయంలో సంపాదకునిదే తుదినిర్ణయం. ఉత్తరప్రత్యుత్తరాలు లేవు.

వ్యాఖ్యలు మాకు అక్టోబరు 5వ తేదీలోగా చేరాలి. యువ పాఠకులందరూ ఈపోటీలో పాల్గొనవచ్చును. ప్రవేశరుసుము లేదు.




ఆ వేళ ఆదివారం కావటం వల్ల సెయింట్ మేరీస్ హాస్పిటల్లో హడావిడి తక్కువగా వుంది. అప్పుడే క్లోరోఫార్మ్ మత్తునుండి కోలుకుంటున్న పేషెంట్ లాగా వుందక్కడి వాతావరణం. ఉదయం తొమ్మిదవుతూంది. అప్పు
రౌండ్స్ ముగించుకొచ్చిన డాక్టర్ కుమారి
వాష్ బేసిన్ లో చేతులు కడుక్కు

టవల్‌తో తుడుచుకుంటున్నాడు. డ్యూటీ మీదవున్న నర్స్ వచ్చి చెప్పింది "డాక్టర్ మీకు ఫోన్ కాల్ వచ్చింది" అంటూ.

రిసీవర్ ఎత్తి పట్టుకుని "యస్ డాక్టర్ కుమార్ స్పీకింగ్..." అన్నాడు.

"హల్లో డాక్టర్! గుడ్ మార్నింగ్. నేను మిసెస్ విమలా రాజేంద్ర మాట్లాడుతూంట. గుర్తున్నానా? లేడీస్ క్లబ్ సెక్రటరీని." అంటూ కంఠం లైను అవతలనుండి.

"ఓ య్యాస్, గుడ్ మార్నింగ్ మిసెస్ రాజేంద్రా. గుర్తులేకేం? బావున్నారా? చెప్పండి ఏమిటి సంగతి. వాటీజ్ ది మేటర్."

"మరేంలేదు డాక్టర్. మా క్లబ్ మెంబర్లం అందరం ప్రెసిడెంట్, నేనూ, యివాళ సాయంత్రం మీ హాస్పిటల్ విజిట్ చేయాలనుకుంటున్నాం. అక్కడున్న పేషెంట్స్‌కి బ్రెడ్స్, పళ్ళూ, పంచాలనుకుంటున్నాం. మీ పర్మిషన్‌కోసం మా ప్రెసిడెంట్ ఫోన్ చేసి కనుక్కోమన్నారు." అందావిడ.


"ఇటీజ్ వెరీ కైండ్ ఆఫ్ యూ ఆల్! తప్పకుండా రండి. మీ కోసం మా హాస్పిటల్ స్టాఫ్ అందరం ఎదురు చూస్తుంటాం."

అవతల ఫోన్ పెట్టేసిన చప్పుడవ గానే డాక్టర్ కుమార్ డిస్కనెక్ట్ చేసి, తన అసిస్టెంట్‌కీ, నర్సింగ్ సూపరింటెండెంట్‌కి ఆ రోజు వాళ్ల యేమి చెయ్యాల్సిందీ, వార్డ్స్ అన్నీ నీట్‌గా, క్లీన్‌గా వుంచాల్సిన విషయం మొదలైనవి చెప్పి, కారిడార్ కివతలి గదిలో కుర్చీలవీ వేసి, నీట్‌గా సర్ది వుంచమనీ చెప్పి, ఆమె తిరిగి వెళ్ళిపోతూంటే చటుక్కున ఏదో గుర్తుకి రాగా "సిస్టర్! మాట" అంటూ పిలిచాడు. ఆమె దగ్గరికి రాగానే "సిస్టర్ యివాళ్టికి మాత్రం లక్ష్మమ్మ పాపని ఆమె వద్ద నుండి తీసి పీడ్రియాటిక్స్ వార్డ్‌కి మార్పించండి. ఆమెకి నచ్చజెప్పి" అనేసి తన గదికి వెళ్ళిపోయాడు.

ఇక్కడ లక్ష్మమ్మనిగూర్చి కొంతైనా చెప్పాలి. ఆమె ఆ హాస్పిటల్లో కాంపౌండర్‌గా పనిచేసి అయిదేళ్ళ క్రితం రిటయిరైంది. భర్త చిన్న వయసులోనే పోయాడు. ఆమెకి కలిగిన ఒక్కగానొక్క కూతురూ ఎక్కడో ఉత్తర హిందూస్థాన్‌లో భర్తతో కాపురం చేసుకుంటున్నది. ఇన్ని సంవత్సరాలూ యంత్రంలాగా పనిచేసిన ఆమె శరీరం ఈ అయిదేళ్లు వూరికినే కూర్చునేసరికి తిరుగుబాటు సాగించింది. ఫలితంగా కీళ్ళన్నీ పట్టుకుపోయాయి. ఉబ్బసం కూడా అధికమైంది. మందుకోసం వచ్చిన లక్ష్మమ్మని, హాస్పిటల్ సూపరింటెండెంట్ "యిక్కడే వుండి రెస్ట్ తీసుకోనయమయ్యేదాకా. ఈ స్థితిలో యింటికీ, హాస్పిటల్‌కీ ఎలా తిరుగుతావు" అని








ఆమెని హాస్పిటల్‌లో చేర్పించాడు. ఆవిడ హాస్పిటల్లో ఎడ్మిట్ అయిన ఒక నెలరోజులకే ఏదో పల్లెటూరినుండి ఒక స్త్రీ వచ్చి అక్కడ పురుడుపోసుకుంది. ప్రసవం అయిన మూడోరోజు రాత్రి, శిశువు నక్కడే వదిలేసి ఎవరికీ చెప్పా పెట్టకుండా, వచ్చిన దారినే వెళ్ళిపోయింది. ఆ రోజు డ్యూటీలోనికొచ్చిన నర్సులు ఈ విషయాన్ని వింతగా చెప్పుకొంటూంటే విన్న లక్ష్మమ్మ, లేని ఓపిక తెచ్చుకుని నెమ్మదిగా నడిచివెళ్ళి, ఆ పసిదాన్ని తెచ్చి, తన పక్కలో వేసుకు పడుకుంది. ఇక ఆ రోజునుండీ ఆ పిల్ల సంరక్షణభారం ఆమే వహించింది. తన మరిది పిల్లలు ఆమెకి అన్నం పట్టుకొస్తే యిక "ఉదయం, సాయంత్రం అవుపాలు పట్రండి. మర్చిపోకండేం" అంటూ హెచ్చరించింది.

తారులో ముంచెత్తినట్టున్న రంగూ, ముడిగుడ్లూ, సన్నగా, పీలగా, ఏడవటానిక్కూడా ఓపికలేని ఆ పిల్ల, కన్నతల్లి చేతే కాదనబడిన ఆ పిల్లంటే నర్సులకీ, ఆయాలకీ, జీవంవున్న స్పెసిమన్ లాగా అన్పించేది. బారసాలకీ, నామకరణ ఉత్సవానికీ నోచుకోని ఆ అభాగ్యురాలికి, వాళ్ళందరూ దయ తలచి "టాడ్‌పోల్" (తోక కప్ప) అని నామకరణం చేశారు. అబ్బా! ఎంత అసహ్యంగా వుందండీ లక్ష్మమ్మగారూ ఆఖరుకి పట్టుకారుతో ముట్టుకోవాలన్నా ఒళ్లు జలదరిస్తుంది" అనేవాళ్ళు ఆ పిల్లని చూసి. అందరూ అసహ్యించు

కోవటం చూసిన లక్ష్మమ్మకి ఆ పిల్లపట్ల ఆదరం మరింత పెరిగిపోతూ వచ్చింది.

"ఉదయాన్నే రౌండ్స్‌కి డాక్టర్ రాగానే తన అనారోగ్యం సంగతి మర్చిపోయి పిల్లనిగూర్చి ఆదుర్దాగా ప్రశ్నించేది. "ఎలావుంది డాక్టర్ దీని ఆరోగ్యం? రోజూ ఎబ్‌డెక్ డ్రాప్స్ పట్టున్నాను. ఈ నెల నుండీ ఫారెక్స్ పెట్టవచ్చునేమో కదండీ. ఫీడ్ కొంచెం ఎక్కువ చెయ్యమంటారా." అంటూ.

సాయంత్రాలు పేషెంట్ల రద్దీ తగ్గాక నెమ్మదిగా డిస్పెన్సరీ లోనికి నడిచివెళ్లి, శాంపిల్స్ వున్న అల్మారాలోంచి పిల్లల టానిక్కులు వెతికి పట్టుకొచ్చేది. సాయంత్రం దానికి వేడినీళ్లతో మొహం, కాళ్ళు, చేతులు తుడిచి, పౌడరద్ది, గేటు దాకా నడిచివెళ్ళి గాలికి తిప్పేది. ఆ పిల్ల మొహంలో ఎప్పుడైనా నవ్వు విరిస్తే, ఆమె స్వరంవిని ఆ పిల్ల అటునుండి యిటు తిరిగితే, నోట్లో కాలి బొటనవ్రేలి నుంచుకుని అస్పష్టమైన శబ్దాలు చేసినప్పుడూ, ఆ పిల్లకేమీకాని ఆమె హృదయం ఆర్ద్రతతో, మమతతో నిండిపొయ్యేది. ఇదంతా చూసి, ఈ వయసులో, మూలకూర్చుని కృష్ణా, రామా అనుకోక ఈవిడ కిదేంపిచ్చి" అని చాటుగా గుసగుసలు పోయేవారు అక్కడివాళ్ళంతా.

"ఇదిగో మామ్మా, పిల్లల వార్డ్‌లో పడుకోబెట్టాలిట మీ బాలాకుమారి నివాళ. లేడీస్ క్లబ్ మెంబర్లు మన హాస్పిటల్ చూట్టానికి ఈ సాయంత్రం వస్తారట. ఎక్కడ దిష్టి తగుల్తుందోనని!" ఓ జోక్ విసిరి ఆ పిల్లని తీసుకువెళ్ళింది నర్స్.

సాయంత్రం నాలుగున్నర గంటలకే హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్, డా॥ నరేష్, లేడీ డాక్టర్లు తిలోత్తమ, కమల, లత, అందరూ వరండాలో నుంచుని ఆ వచ్చేవాళ్లకోసం ఎదురు తెన్నులు చూస్తున్నారు. గంట అయిదవస్తోంటే అంతా ఒకసారి సర్దుకు కూర్చున్నారు. అయిదున్నరైనా ఏ అలికిడీ లేకపోవటంతో అందరికీ అనుమానం వచ్చింది అసలు వాళ్ళువస్తానన్నది యివాళా లేక రేపా అని. ఇంతలో ఒక్కసారిగా తెరచివున్న మెయిన్‌గేటు తలుపుల మధ్య నుండి మూడు కార్లు రంయ్‌మంటూ దూసుకొచ్చాయి. అవి ఆగడంతోటే పొట్లంలోంచి జారిపడ్డ చాకొలెట్లలాగా చెక్స్, స్ట్రైప్స్, సైకొడెలిక్ ప్రింట్స్, డిజైన్స్ చీరల్లో, కంచి, మైసూరు పట్టుచీరలూ, కట్టుకున్న సంఘ సేవికలు, తల్లో ఎక్కడా ఖాళీలేకుండా పూలు తురిమి, చీరలకి మేచ్ అయ్యే రాళ్ళనగలు పెట్టుకుని, సుతారంగా దిగారు కార్లలోనుండి. ఏదో ఫాషన్ పెరేడ్‌కి వెడుతూ పొరపాటున యిక్కడ దిగినట్టు అనిపిస్తోంది వాళ్ళని చూస్తూంటే. సెక్రటరీ చిరునవ్వు





మొహంతో మెట్లెక్కివచ్చి, మొదట ప్రెసిడెంట్‌నీ తర్వాత మిగతా మెంబర్లనీ డాక్టర్ కుమార్‌కీ, మిగతా డాక్టర్లకీ పరిచయం చేసింది. పరిచయ వాక్యాలయ్యాక అందరూమాటా పలుకూ లేకుండా కూర్చున్నారు. ఓ అయిదు నిమిషాలు గడిచాక సెక్రటరీ, ప్రెసిడెంట్ యిద్దరూ లేచి చెరొక బుట్టా అందించారు డాక్టర్లకి వార్డులన్నీ తిరిగి, పేషెంట్లనందరినీ పరామర్శించి ధైర్య వచనాలు చెప్పి, యివి పంచిపెడ్తారనుకున్న డాక్టర్ కుమార్‌కి వాళ్ళిలా బుట్టలందించేసరికి ఆశాభంగమే అయింది. అయినా, పైకి కన్పించనివ్వకుండా "చాలా థాంక్స్ మీ కందరికీ" అన్నాడు. ఇదంతా జరుగుతూంటే మిగతావాళ్ళు మాత్రం యివేవీ పట్టనట్టు మాటిమాటికీ గేటువైపు చూస్తున్నారు. వీళ్ళిలా చూస్తూంటే ఎవరైనా ముఖ్యమైన వాళ్ళు రావాలేమో, వాళ్ళు వచ్చి పంచుతారేమో స్వయంగా. అంతే అయివుంటుందనుకున్నారు మళ్ళీ డాక్టర్లంతా.

ఇలా మరో పదినిమిషాలు గడిచాక సైకిల్‌మీద ఒక వ్యక్తి తమ వైపే వస్తూండటంచూసి, మెంబర్లందరి మొహాల్లోకీ ఒక్కసారిగాజీవం, కాంతీ, కళా వచ్చేశాయి. వాళ్లంతాగబగబానగలూ పూలూ, బార్డర్లూ, పమిటలూ, చీరకుచ్చెళ్లూ సర్దేసుకున్నారు. ఈ హడావిడంతా ఏమిటో, ఎందుకో, అర్థంగాని డాక్టర్లు తేరుకునే లోగా, మెరుపు లాగా కెమెరాఫ్లాష్ వెలగటం, అంతకు రెట్టింపు కాంతిలో అందరి పెదాలమీద చిరునవ్వు వెలగటం క్షణంలో జరిగిపోయింది. అంతే! సాలార్ జంగ్ మ్యూజియంలో గడియారంలో గంటలు కొట్టే మనిషి గంటకొట్టటం అయిపోగానే చటుక్కున లోనికి వెళ్లి తలుపు వేసుకున్నట్టుగా, అందరూ ఒక్కమాటుగా కార్లలో దూరటం, అవి బర్రుమని స్టార్టయి గేటులోంచి దూసుకుపోవటం జరిగింది.

చాలారోజుల తర్వాత ఒక సాయంత్రం లాన్‌లో బైట కూర్చొని మేగజైన్ తిరగేస్తున్నాడు డాక్టర్ కుమార్. అదొక ప్రముఖ ఫేషన్ మేగజైన్. పేజీ తిప్పుతూంటే అతడిదృష్టి చటుక్కునఒకఫోటో పైన పడింది. అసక్తిగా ముందుకి వొంగి చూశాడా ఫోటోని, దాని క్రింద రాసివున్న అక్షరాలనీ "...... క్లబ్ మెంబర్లు సెయింట్ మేరీస్ హాస్పిటల్ సంఘసేవ నిమిత్తం వెళ్ళినప్పటి ఫోటో. కుడి నుండి ఎడమకి......" అంటూ వరసగా వాళ్ళ పేర్లున్నాయి. హాయిగా, తియ్యగా నవ్వుతూ వున్నారు ఫోటోలోవాళ్ళంతా. ఆ ఫోటో చూస్తూంటే అప్రయత్నంగా డాక్టర్ కుమార్ పెదవులమీదకూడా ఓ చిన్న నవ్వు విరిసి అంతలో మాయమయ్యింది.